**అసలు విప్లవం అంతర్గతంగా సాగుతూంటే, నకిలీ విప్లవాలు వేషాలు మారుస్తూ ఆర్భాటాలు చేస్తూంటాయి. నిస్వార్థపరుల విప్లవం ఒక్కటే. స్వార్థపరుల విప్లవాలు వేయి!**

# తప్పుదారి

ఎ.వి. సత్యనారాయణరావు

ఉదయం ఆరు గంటలు.

ఎత్తైన భయ సందేహాల గోడల్లో బంధింపబడిన సెంట్రల్ జైలు యిరుకు గదులో యింకా తెల్లవారలేదు.

ఆపైపు అత్యవసర పరిస్థితి కారణంగా ఖైదు చేయబడిన రాజకీయ ఖైదీల షెడ్డుల్లో మాత్రం కొంత వెలుగు కన్పిస్తున్నది. లోకసభకు ఎన్నికలు ప్రకటించి అత్యవసర పరిస్థితిని సడలిస్తామన్నారు. రాజకీయ ఖైదీల మొహాల్లో కొత్త వెలుగు భాసిస్తున్నది.

ఎప్పుడు తెల్లవారుతుందా ఏమేం శుభవార్తలు వింటామాని చాలామంది పూర్తిగా తెల్లవారక మునుపే మేల్కొంటున్నారు.




దేశ భవితవ్యాన్ని గూర్చి చర్చిస్తూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు. ప్రతి ఒక్కరికీ ఎపుడు బయటి ప్రపంచాన్ని చూస్తామాని ఉబలాటం.

అయితే ఎక్స్ట్రీమిస్టుల గుంపుతో కల్సివుంటూ వాళ్ళ "మెస్"లోనే భోజనం చేస్తున్న రామచంద్రయ్య పరిస్థితిమాత్రం భిన్నంగా వున్నది. ఒక నక్సలైటుకు తన యింట నాల్గురోజులు ఆశ్రయం యిచ్చాడన్న నేరంమీద అతన్ని అరెస్టు చేశారు. ఇతనూ నక్సలైటేమో, కాకుంటే వాళ్ళ "కాంటాక్టే"మో అన్న అనుమానంమీద గత పదహారు నెలలుగా జైల్లో నిర్బంధించారు.

ఆ రోజు జైలు సూపరింటెండెంటు రామచంద్రయ్యను పిలిచి "నిన్ను రేపొద్దున విడుదల చేస్తున్నామయ్యా" అని చెప్పాడు. రామచంద్రయ్య విడుదలను గురించి తోటి రాజకీయ ఖైదీలు. "అరవయ్యేళ్ళ గోవులాంటి పెద్ద మనిషి. యితన్ని ఏ కేసులోనూ ఇరికించలేక విడుదల చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఇక స్వేచ్ఛననుభవించ బోతున్నావని ఆయన్ని అభినందించారు.

కాని రామచంద్రయ్యే తన విడుదల వార్త విన్న క్షణం నుంచి చాలా దిగులు పడిపోసాగాడు.

ఎపుడో ఆరు నెలల క్రితం, భార్య చితికి నిప్పు పెట్టి వచ్చింతర్వాత ఆయన గుండెల్లో బరువు పెరుగుతూ ఒళ్ళంతా చెమటలు పట్టాయి. హాస్పిటల్ గుండె జబ్బుల వార్డులో నెల రోజులుండి గుండెల బరువు దించుకు వచ్చాడు.

రాత్రినుంచి చెమటలు పట్టడం లేదు గాని గుండెల్లో బరువు.

మొహం కడుక్కొని కాసేపు వూరికే ఆకాశంవంక చూస్తూ కూర్చున్నాడు. రోజూలాగా "పిల్లల్ని" లేపే సమయం కానే అయింది. ఇన్నాళ్ళూ తన కష్ట సుఖాల్లో భాగం పంచుకుని తమలో ఒకడిగా తనను కలవనిచ్చిన ఎక్స్ట్రీమిస్టు యువకుల్ని "లేవండయ్యా తెల్లవారింది" అంటూ ఒక్కొక్కరిని పేరు పేరున పిలుస్తూ మేల్కొల్పసాగాడు. ఒక్కొక్కరూ లేచి రెక్కలు విరుచుకుంటుంటే ఒళ్ళు విరుచుకుంటున్న పెద్దపులులే జ్ఞాపకం వచ్చాయి రామచంద్రయ్యకు.

## నెలకు రు. 1000/- లు సంపాదించండి

ఫోటోగ్రఫీటీచర్ రు. 6/-; డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్ రు. 8/-; ట్రాన్సిస్టరు రేడియో గైడ్ రు. 10/-; రేడియో గైడ్ రు. 10/-; వివాహపు జీవితం 100 బొమ్మలతో రు. 8/- మెడికల్ సెక్స్ గైడ్ 88 బొమ్మలతో రు 10/-; టైలరింగ్ & కటింగ్ గైడ్ రు. 8/-; 300 కుటీరపరిశ్రమలగైడు రు. 15/-; ఎలక్ట్రిక్ గైడు రు. 10/- ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8/- ప్రతి ఒక్కటి పోస్టేజి రు. 1-50

LAxMI BOOK CORNER
(M.C) ALIGARH




ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గలవారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతో నే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P.O.) KATRI SARAI (GAYA)







ఆయన వచ్చేవరకు వీళ్ళు జైల్లో వున్నారు. ఒక్కొక్కరిమీదా పలురకాల కేసులు. ఫలానా దోపిడీలూ అంటే ఫలానా హత్యలూ అని ఎప్పుడు విడుదలౌతారో, అసలు అవుతారో లేదో తెలియదు.

ఇరవై రెండుమంది యువకులున్న ఈ సమూహానికి రాజేశ్వర్ నాయకుడు. ఇంజనీరింగు చదువుతున్నాడు. అతనుకాక యింకా నల్గురు ఇంజనీరింగు కోర్సుకు చెందినవాళ్ళు. ఓ నల్గురు మెడిసిన్‌లో వున్నారు. మిగతావాళ్ళు ఆర్ట్సు, కామర్సు కాలేజీల్లో విద్యార్థులు.

అంతా కూర్చుని పాలు త్రాగుతున్నపుడు నవ్వుతూ అన్నాడు రాజేశ్వర్: "మరి సార్ పోతున్నాడాయె. రేపట్నుండి మనల్నెవరు లేపుతారూ?"

"ఎవరు లేపినా సార్ లేపినట్టుంటదా. మిమ్మల్నిమాత్రం మరిచిపోలేం సార్" అన్నాడు మోహన్.

"మీ కోడికుర్మా, చేపలపులుసూ అసలే మరిచిపోలేం. బాగా వండుతారు సార్" అన్నాడు సైదులు.

వాళ్ళఅలా తననుపలురకాలుగాపొగిడేస్తుంటే సంతోషించలేకపోయాడు రామచంద్రయ్య. ఆయన గుండెల్లో బరువు గొంతుదాకా వచ్చి అక్కడ నిల్చిపోయి అంతకంతకూ పెరుగుతున్నట్టనిపించింది.

అవును వీళ్ళంతా మనిషి రూపంలో మలచబడ్డ ప్రభంజనాలు. సంఘంలో పేరుకుపోతున్న అన్యాయాన్నీ, అక్రమాన్నీ తుడిచిపెట్టాలని యెగురుతున్న కెరటాలు. వీళ్ళమధ్య ఈ పదహారు నెలలూ చాలా ఆనందంగా గడిపాడు తను. తనకు మళ్ళీ యవ్వనం వచ్చినట్టే తలచాడు. వాళ్ళ సంభాషణలు విని ఉద్రేకపడ్డాడు. వాళ్ళ పల్లెపదాలు వింటూ వాళ్ళతో కలిసి పాడుతూ గెంతాడు.

ఎట్లా వయసు మీదపడుతుంటే అట్లా సంఘంలో నీతీ నిజాయితీ మృగ్యమవుతున్నాయని బాధపడ్డాడు. కాని వీళ్ళను చూసింతర్వాత నీతీ నిజాయితీ నివురుగప్పిన నిప్పులా వున్నాయనీ, ఏనాటికైనా నిజం నిలుస్తుందీ, మంచి గెలుస్తుందీ అనే ఆశావాది అయినాడు. "అరుణ పతాకం" ఎగిరే ఆ మంచి రోజు ఎపుడా అని వాళ్ళతోపాటు తనూ ఎదురుచూడసాగాడు.

రెండు మూడు సంవత్సరాల తేడాతో ఒకే వయసుకు చెందిన వాళ్ళు ఆ యువకులు. వాళ్ళకూడా రామచంద్రయ్య తమతో వుండటం తమాషాగా వుండేది. తల్లీతండ్రికి దూరమయ్యామన్న విచారం వాళ్ళకు లేకుండా ఆయన వాళ్ళ యెడ శ్రద్ధకనపరిచాడు. పెద్దవాళ్ళు సాధారణంగా ప్రతి చిన్నదానికీ పడే గాభరాను జ్ఞప్తికి తెచ్చేవి ఆయన ప్రేమానురాగాలు. పిల్లలు పెద్దవాళ్ళ ఛాదస్తాన్ని విసుక్కున్నా, "వూరుకో నాకేం భయంలేద"ని తీసి పారేసినా వాళ్ళకెంత తృప్తి. 'మమ్మల్నిగూర్చి బాధపడేవా రున్నార'ని.

ఎంత రక్తపాతమైనా సరే సమసమాజం రావాలని గుండెల్లో కసి పెంచుకుంటూ లావాలా వుడికిపోతున్న ఆ యువ సమూహానికి రామచంద్రయ్య మలయ మారుత మయినాడు. మంచి గంధము, మల్లె సౌరభమూ అయినాడు.

కొందరు వ్యాయామం చేస్తుంటే మరి కొందరు వంట ప్రయత్నంలో వున్నారు. "భోజనంచేసే పోరాదండి సార్" అన్నాడు రాజేశ్వర్. "ఏమో యెలా వెళతానో తెలియడంలేదు. జైల్లో వేసేప్పుడు కాకపోయినా కనీసం విడుదల చేసేప్పుడయినా మన అభిప్రాయమేమిటో తెలుసుకో కూడదా? నాకైతే అసలు వెళ్ళాలనే లేదు" అన్నాడు రామచంద్రయ్య. దిగులుగా తల వంచుకున్నాడు.

"అదేం మాట సార్! వెళ్ళండి. జైలు జైలే, స్వేచ్ఛ స్వేచ్ఛే" అని అతడంటే ఆయన జవాబివ్వలేకపోయాడు.

జవాను వచ్చి "రామ్‌చంద్రయ్యా: సాబ్ రమ్మంటున్నడ"ని పదే పదే జ్ఞాపకంచేసి వెళుతున్నాడు.

ఆయన విచారవదనాన్నిచూసి ఎవరూ ఉత్సాహంగా తినలేకపోయారు. ఆయన తన సంచీ సర్దుకున్నాక "సార్ యిట్లా కూర్చోండి. మీకు ఫేర్‌వెల్ యిస్తాం" అన్నాడు మోహన్.

రామచంద్రయ్య కుర్చీలో కూర్చున్నాడు. రాజేశ్వర్ ముందు సార్‌ను విడిచి వుండటం తమకెంత విషాదకరమో వివరించాడు. తర్వాత "ఆయిన్ను జైల్లో పెట్టిన ప్రభుత్వాన్నీ, ప్రస్తుత వ్యవస్థనూ" దుయ్యబట్టాడు: "దీన్ని కూకటి వ్రేళ్ళతో లాగిపారేయందే వూరుకోమని సార్ ముందు ప్రమాణం చేస్తున్నాను" న్నాడు.

రామచంద్రయ్య జవాబివ్వాలనిలేచాడు. ముప్ఫయ్యేళ్ళ ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో స్కూళ్లు మారాడు. ఎన్నో వీడ్కోలు సభల్లో జవాబిచ్చాడు. కాని యిపుడు... ఆయననోట్లోంచి మాటరాకమునుపేగుండెల్లోంచి భోరుమని దుఃఖంవచ్చింది. చేతి సంచీలో ముఖం దాచుకుని చాలా సేపు కుమిలి కుమిలి ఏడిచాడు. వాళ్ళెలా ఓదార

స్తుంటే ఆయన నలా దుఃఖం ముంచేయ సాగింది.

* * *

ఎక్స్‌ప్రెస్సు బస్సులో ఆబిదాబాద్ చేరుకునేప్పటికి మధ్యాహ్నం మూడు గంటలయింది సాయంత్రం ఐదు గంటలకు సర్వీసు బస్సు వుంది. మాధవాపురం రాత్రికల్లా చేరుకుంటాడు. ఈ రెండు గంటలు ఏం చేయాలో తోచ లేదు రామచంద్రయ్యకు. ఇక్కడ తనకు తెల్సిన వాళ్ళు, తను చదువు చెప్పి, చెప్పించి పెద్ద చేసినవాళ్ళు చాలామంది మంచి స్థితుల్లో వున్నారు. వకీలుగా మంచి పేరూ రాబడీ వున్న ఈశ్వరయ్య వున్నాడు ఎమ్మెల్యే చేసి యిపుడు కో-ఆపరేటివ్ ఫెడరేషన్ అధ్యక్షుడుగా పనిచేస్తున్న మైసయ్య వున్నాడు. కలెక్టరాఫీసులో యూ. డి. సీ చేసే మాణిక్యరావు వున్నాడు వీళ్ళందరిని తనూ, సుందరీ తమ పిల్లలే అన్నంత ప్రేమగా చూసుకున్నారు వాళ్ళ చదువూ, బ్రతుకు తెరువుకోసం అహర్నిశలూ ఆలోచించారు. వాళ్ళు సంతోషంగా జీవిస్తుంటే సంతోషించారు.

ఈశ్వరయ్య యింటికి వెళదామనుకున్నాడు. కాని తను అరెస్టు కాగానే సుందరి వెళ్ళి విడిపించమని ప్రాధేయపడితే అతడు మొహం తిప్పేసుకున్నాడట! "ఇది నక్సలైటుల కేసు. పట్టుకుంటే నన్ను అరెస్టు చేస్తారని" బుకాయించాడట. మనకు సంతానం లేకపోయినా వీళ్ళంతా మన పిల్లలేగదాని విర్రవీగే సుందరి జైలులో తనను చూడటానికి వచ్చి ఏడ్చింది. పోయింది. గోత్రాలు అయిన తన రాత అసహాయంగా పరితపించింది.


సుందరి మైసయ్యను కూడా కలిసింది. అతడు ఆమె మీదనే కేకలేశాడట. "ఎదన్నా నక్సలైటుకు ఆశ్రయ మిస్తారా? అంతనేరం చేసిన వాళ్ళని యెవరెట్లా రక్షిస్తారు?" అని. ఇరవయ్యేదేళ్ళ క్రితం అనాథగావున్న మైసయ్యను తనూ, సుందరి చేరదీశారు. హరిజనుణ్ణి యింట తెచ్చి పెట్టుకున్న నేరానికి బంధువులంతా తమను వెలివేశారు. తాము ఆనాడు లోక సమ్మతమూ, బంధు సమ్మతమూ అని మీనమేషాలు లెక్కిస్తే మైసయ్య యెక్కడుండేవాడు?

తల్లీ తండ్రీ లేని మాణిక్యరావును తమ పిల్లడే అనుకున్నారు. సుందరి తన వెత చెబుదామనుకుని వెళితే అతడి భార్య "ఆయన యింట్లోలేరు" అంటూ ఆమె మొహంమీదే తలుపు వేసుకుందట.

అప్పుడు వీళ్ళు తనకేమవుతారని వీళ్ళ యిళ్ళకు పోతాడు

అలవాటు ప్రకారం చౌకు వెంక


చక్కని ఆధునికమైన రేడియో




ఫిలిప్స్ ప్రైడ్ (3-బ్యాండ్లు)

- టెక్స్‌రైజ్‌డ్ క్యాబినెట్.
- గొప్ప ధ్వని సామర్థ్యం గల స్పీకర్

ఫిలిప్స్

* సిఫారసు చేయబడ్డ వెల. ఎక్సైజ్ డ్యూటీలో సహా స్థానిక పన్నులు అదనం.

ఆథరైజ్డు డీలర్సు :


ఫోన్ : 76369

ఆడియో విజన్

ప్రకాశం రోడ్డు, విజయవాడ-2.

భారత దేశములో ప్రఖ్యాతిగాంచిన

5 సంవత్సరములు గ్యారంటీ వుండే మేరి 22 ct సూపర్ స్పెషల్ బంగారు కవరింగు ఆభరణములను, 15 సం॥ల నుండి ఆలోచించి, మొట్ట మొదటిసారిగా తయారుచేసి భారత దేశము మొత్తము వి.పి.పి. ద్వారా పంపించే పెద్ద స్థాపనము. దీనికి కావలసిన వివరములకు ఈ దిగువ అడ్రసుకు ఉత్తరము వ్రాసిన కేటలాగు ఉచితముగా పంపబడును.




దీనిలో వుండే నంబరును, ధరను క్రమముగా ఉత్తరం ద్వారా వ్రాస్తే వి. పి. పి ద్వారా ఉచితంగా పంపబడును మీ అడ్రసును స్పష్టంగా పిన్‌కోడ్‌తోను ఆంగ్లంలో వ్రాయవలయును. వి. పి. పి. చార్జి ఎగస్ట్రా అగును. ఏజంట్లు కావలయును : ఏజంట్లకు ప్రత్యేక సదుపాయములు కలవు. వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయవలయును. అడ్రసు తప్పనిసరిగా ఆంగ్లములో వ్రాయవలయును.

"ESTD 1963"

**MERI GOLD COVERING WORKS**

No. 14, Ranganathan Street, Post Box No. 1405,
T. Nagar, MADRAS-600 017.

ఈశ్వర్లు గుడిలో పూజ చేయిద్దామని రిక్షా యెక్కాడు. రిక్షా పెట్రోలు పంపు దాటుతుంటే రాజేశ్వర్, మోహన్ జైల్లో తనతో జరిపిన చర్చలు జ్ఞాపకం వచ్చాయి. దేవుడనే వాడుంటే ఏ నేరమూ చేయని తను జైలుకెందుకు వెళ్ళాడు? జీవితమంతా పుణ్యం తప్ప మరోటి చేయక అందరినోటా 'అన్నపూర్ణమ్మ తల్లి'యని పిలిపించుకున్న సుందరి ఎందుకు అంత అసహాయంగా అన్నోడి కాలకు మొహంవాచి చనిపోయింది?

అవును. సంఘంలో పేరుకుపోయే అన్యాయాల్నీ, అక్రమాల్నీ పేదవాళ్ళు సవాలు చేయకుండా భయపెట్టే పెద్దవాళ్ళ దిక్కు దేవుడు.

"రిక్షా! కమాను ప్రక్కన మాధవపురం సర్వీసుస్టాండు దగ్గరికి తీసుకుపో. ఇంకో అర్థ రూపాయెక్కువిస్తాను" పురమాయించాడు. రిక్షా వెనక్కు తిరిగింది.

*　　*　　*

మురళి డాక్టరు నరసింహారావుగారి రెండో అబ్బాయి ఆరోజుల్లో డాక్టరుగారింటి ప్రక్కనే అద్దెకుండేవారు కనక డాక్టరుగారి భార్య విమలమ్మకూ, సుందరికీ చాలా స్నేహమయింది. చిన్నప్పుడు మురళి బొండాంలా వుండి చిన్నికృష్ణుడినే తలపింపజేసేవాడు. విమలమ్మ సానుభూతి ప్రోత్సాహాలతో సుందరి మురళికి పెంపుడుతల్లి అయింది. తనను తాను యశోదగా భావించి మురళి ఆటపాటల్లో కృష్ణలీలల్ని చూసేది ఆమె.

హైద్రాబాదు మెడికల్ కాలేజిలో చేరిన రెండేళ్ళలో మురళి చాలా మారిపోయాడు. తనకు విప్లవ సాహిత్యం తెచ్చివ్వడమే కాకుండా యిదిగో విప్లవం తెచ్చేస్తానని చెబుతుండేవాడు. మావో, మార్క్సు, లెనిన్ సిద్ధాంతాలూ, నక్సలైటు ఉద్యమ విశేషాలు మురళి ద్వారానే మొట్టమొదట విన్నది.

దేవుడిముందు, దేవుడనే ప్రతి బండ ముందూ సాష్టాంగపడే సుందరి, మురళి వుపన్యాసాలు విని "చూశారా కృష్ణుడు దేవుడే లేడంటున్నాడు. నిజంగానే లేడేమో" అనే స్థితికి వచ్చింది. మురళి విప్లవం రావాలంటున్నాడు కాబట్టి ఆమె కూడా "అదేదో తొందరగా వస్తే బావుండును కదండీ" అనసాగింది.

అతడు సెలవులయి హైద్రాబాదు పోయినాడంటే రోజుకు పది సార్లయినా "మన బాబెలా వున్నాడో, వాణ్ణి పోలీసులు గానీ పట్టుకుంటారో యేమిటో" నని విచారిస్తుండేది. రకరకాల పిండివంటలు చేసి పెద్దలగేజీ కట్టి "వెళ్ళి బాబునుచూసిరండి" అని తనను పంపించేది.

రెండు నెలల తర్వాత ఓ అర్థరాత్రి మురళీ, ఇంకెవరో యువకుడు వానలోపడి వచ్చారు. మురళిని కౌగలించుకుని మౌనంగా ఏడ్చేసింది సుందరి. పొడి బట్టలు కట్టుకున్నాక ఆ యువకుడిని పరిచయం చేశాడు మురళి. పేరు నరేందర్. మెడికల్ స్టూడెంటు. నాలుగేళ్ళుగా నక్సలైటులతో తిరుగుతున్నాడు. అతడిని పట్టియిచ్చిన వారికి పదివేల బహుమానం కూడా వుంది.

భోజనాలయినాక అంతా నిదురించారు. కాని మరో రెండు గంటల్లోనే మురళి తనను తట్టి లేపాడు. బయటకు తీసుకుపోయి "నాన్నగారూ! నేను అర్జెంటుగా వెళ్ళిపోవాలి. అమ్మ చూస్తే నన్ను పోనివ్వదు. నరేందర్ యింకో నాల్గురోజులుండి వెళ్ళిపోతాడు. నేను మళ్ళా వస్తాను" అని చెప్పి సమాధానానికైనా చూడకుండా చీకట్లో కలిసిపోయాడు. తను అతడు పోతున్నవేపే చూస్తూ నిలుచున్నాడు. మధ్య మధ్య మెరుస్తుంటే పండపోతగా వాన తప్ప యింకేమీ కనిపించలేదు.

నాల్గోనాటి రాత్రి నరేందర్ వెళ్ళిపోతానన్నాడు. ముమ్మరంగా వర్షం కురుస్తున్నది. వెళ్ళటానికి సిద్ధమైనవాడల్లా తమ కోరికమీద భోజనం చేస్తున్నాడు. తలుపులు దబదబ బాదితే తనేవెళ్ళి తీశాడు.

ఎదురుగా పోలీసులు.

సుందరి పెడబొబ్బలుకూడా లెక్కచేయకుండా నరేందర్‌తోపాటు తననూ అరెస్టుచేసి వానులో ఎక్కించుకున్నారు. వానులో చాలాసేపు తిరిగి తెల్లవారేవరకు అడవి ప్రాంతంలో వుండే ఓ పోలీసు స్టేషనుకు చేర్చారు. ఆ రోజునుంచి పది రోజులదాకా ఎక్స్ట్రీమిస్టులుగా పిలవబడే యువకులు పోలీసులకు చిక్కితే యెంత నరకబాధ అనుభవించాల్సి వస్తుందో కళ్ళారా చూశాడు.

## కల్యాణి లేహ్యం

ముదిరిన బూడిదగుమ్మడికాయను తెచ్చి పై పెచ్చుగీసి, గింజలనుకూడా తీసివేసి చిన్న చిన్న ముక్కలుగా తరిగి సోలెడు నీళ్ళుపోసి వుడకబెట్టి నీరంతా వార్చివేసి ఆరబెట్టి ఓ ఏబులం ఆవునేతిలో బాగా వేయించి వుంచుకొని, మూడు ఏబులాల పంచదారను కొద్దిగా నీరు పోసి పాకముగా వండి ఈ ముక్కలను వేసి అడుగంటకుండా కలియబెడుతూ 1 తులం జీలకర్రపొడి, శొంఠిపొడి 2 తులాలు, 5 తులాల ధనియాల పొడి, సాంబ్రాణిపువ్వు 2 తులాలు పలువమిరియాల చూర్ణము 4 తులాలు వీనిని పై పాకమునందు జేర్చి కలియబెడుతూ ఒక పంపు తేనెనుపోసి బాగుగా కలిపి ఒక పింగాణీ జాడీలో జాగ్రత్త చేసికొని పూటకొక తులమువంతున సేవించాలి. ఇచ్ఛాపథ్యం. నిక్కాకలు, మేహ జ్వరములు, నిస్త్రాణ, క్షయ, దాహము, చీడ రోగములు హరించును.

—కె. శంకరరావు



నరేందర్‌ను యెన్నిమార్లు చిత్రవధ చేసినా తనవాళ్ళజాడ చెప్పలేదు. పైగా "ఈమాస్టారుకీ, మాకూ యేమీ సంబంధం లేదు. ఆయన నాకు ఆశ్రయం మాత్రమే యిచ్చాడు" అని చెప్పాడు.

లాకప్‌లో వుండగా ఓ రాత్రి నరేందర్ అన్నాడు. "మాస్టారూ! ఇది మురళీ పని కాదుగదా. రెండు నెలలుగా అతనుమాతో చేరినప్పటి నుంచి గమనిస్తున్నాను. ఎప్పుడెపుడు మా కామ్రేడులు పట్టుబడ్డారనీ, చంపబడ్డారనీ వార్తలు వచ్చినా మురళీ కళ్ళల్లో భయం తొంగిచూసేది. "ఏం కామ్రేడ్ దిగజారుతున్నావా" అంటే "నోనో మనం ఆఖరి ప్రాణం వరకూ పోరాడాలి" అని పిడికిళ్ళు బిగించేవాడు. కాని వాటి బిగువేమిటో నాకెప్పుడో తెల్సిపోయింది.

ఒక ఎన్‌కౌంటర్‌లో ఎక్కడి వాళ్ళక్కడ పారిపోవాల్సి వచ్చి నేను, మురళీ మీ వూరు వచ్చాం. మీ ఇంట నన్నుంచి నాకు చెప్పకుండా అతను వెళ్ళిపోవటం, నాల్గో రాత్రి పోలీసులు రావటం నా అనుమానాన్ని ధృవపరిచాయి.

ఛఛ! మురళీ యింత ద్రోహం చేస్తాడా?! చేయడనే తన నమ్మకం. అదే మాటన్నాడు నరేన్‌తో. అతడు మరేం మాట్లాడలేదు.

మురళీ మూలంగానే తను యిందులో చిక్కుకున్నా, నరేన్‌కి ఆశ్రయమిచ్చినా తనకు పొరపాటేమీ అనిపించటం లేదు.

యింతమంది యువకులు తము నమ్ముకున్న సిద్ధాంతాలకొరకు బలవుతూవుంటే, అరవయ్యేళ్లు పైబడ్డాయి తనేమవుతే యేమిటి ?

తన వయసే తనను రక్షించిందేమో. తన ఒంటిమీద పోలీసులు చేయి చేసుకోలేదు. కాని నూనూగు మీసాలప్రాయంలో వున్న పిల్లల్ని అమానుషంగా కొడుతుంటే తన గుండెలు ఛిద్రమైపోయాయి.

తర్వాత తనను వాళ్ళనుంచి వేరుచేసి మీసాక్రింద సెంట్రల్‌జైల్లో త్రోశారు. అదివరకే వున్న ఎక్స్‌ట్రీమిస్టుల గుంపులో తనను కలిపారు. నరేన్ తర్వాత వస్తాడేమోనని యెదురు చూశాడు. కొందరు యువకులు హామీపత్రాలువ్రాసి వేరేగుంపు కట్టారు. ఇంకొందరు అరెస్టయివచ్చి తమతో చేరారు. కాని నరేన్ మాత్రం రాలేదు.

తను జైల్లోకి చేరిన వారంరోజులకి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ సుందరి వచ్చింది. ఆమె చెబితే నరేన్ అనుమానం నిజమేనని తేలింది. తండ్రి బలవంతం మీద మురళే అతను చేసిన, చూసిన అన్ని విషయాలూ పోలీసులకు చెప్పాడట. ఇంకెపుడూ "అట్లాంటి" వాటి జోలికి పోనని హామీ యిచ్చాడట!

తర్వాత్తర్వాత సుందరి వచ్చినపుడల్లా మురళీ గురించి చాలా చెబుతుండేది. "నాన్నగార్ని" జైలు నుంచి విడిపించమని పోతే అతను ముఖం తిప్పుకున్నాడని. అతడు ఓ ధనవంతుడి బిడ్డను పెళ్ళి చేసుకున్నాడని. తండ్రి క్లినిక్ పెంచి సుమత్రరంగా ప్రాక్టీసు చేస్తున్నాడని.

*　*　*

ఓ రోజు మురళీ వచ్చాడు. "నాన్నగారూ! మీకు ముఖం చూపటానికే నాకు సిగ్గుగా వున్నది. కాని రాక తప్పలేదు. నా కొడుక్కి యివ్వాళ నామకరణం మీతో చేయించాలని వచ్చాను. అమ్మ ఆత్మ కూడా సంతోషిస్తుంది" సిగ్గుపడిపోతూ ఆహ్వానించాడు.




ఏడ్పు నుండి ఉల్లాసానికి

పెరిగే పాపలకు అజీర్ణం చేయడమనేది సహజం మీపాపను అజీర్ణంనుండి ఉపశమనాన్ని కల్గించి ఉల్లాసంగా ఉంచేందుకు బయో - సాల్‌ను నమ్మండి. ఇంకేమాత్రం ఏడ్పువుండదు. బయో - సాల్‌కు కృతజ్ఞతలు చెప్పండి.

బయో-సాల్®

గ్రైప్ - మిక్చర్

మీ పాపలను సంతోషంగా మరియు ఉల్లాసంగా నుంచుతుంది.

J. & J. DeChane India

జె. & జె. డిషేన్
ల్యాబొరేటరీస్ (ప్రై.) లిమిటెడ్
హైదరాబాద్. ఇండియా

భార్య ఆత్మశాంతి కోసం డాక్టరు గారింటికి వెళ్ళాడు. మురళీ చాలా పెద్ద క్లినిక్కే నడుపుతున్నాడు. మనుమడి నామకరణం చాలా ఘనంగా జరుపుతున్నారు డాక్టరు దంపతులు. దేవుడు లేడంటే లేడన్న మురళీ ఒళ్ళో పసిగుడ్డుతో అతడి భార్యప్రక్కన కూర్చుని సత్యనారాయణ వ్రతం చేసుకుంటుంటే రామచంద్రయ్య మనసులో నవ్వుకున్నాడు.

నామకరణమప్పుడు "రండి నాన్నగారూ! పేరు పెడుదురుగాని" అని వచ్చాడుమురళీ. రామచంద్రయ్యలేచిఅతడి వెంట నడుస్తుంటే "బాబుపేరు జయప్రకాశ్ నారాయణ అని పెడదామను కున్నాము. మీరూ ఆ పేరే పెట్టండి" అని మెల్లగా చెప్పాడు. ఆయన మళ్ళీ నవ్వుకున్నాడు. ఇంకా ఎమర్జెన్సీయే వుంటే మురళీ తన కొడుక్కు ఏం పేరు పెట్టేవాడో? సంజయ్ గాంధీయా?!

* * *

సభకు జమీందారుగారు అధ్యక్షత వహించారు. ఆయన రామచంద్రయ్యకన్నా పదేళ్ళు పెద్దవాడు. కాని పదేళ్ళు చిన్నగా కనిపిస్తాడు. పసిమిఛాయలో మెరిసిపోతూ పెద్దవాడైన మన్మథ కుమారుడ్ని తలపిస్తాడు. రామచంద్రయ్య చూస్తుండగా ఆయన నిజాం నవాబు ప్రతినిధిగా రూమీ టోపీలు పెట్టాడు. పోలీసు యాక్షన్ కాగానే ఖద్దరులోకి మారాడు. కాంగ్రెసులో చేరాడు. పంచాయతీ రాజ్యం రాగానే సమితి ప్రెసిడెంటు అయినాడు. తర్వాత ప్రత్యేక తెలంగాణా అన్నాడు. మళ్ళీ కాంగ్రెసులో కలిసి సమైక్యతావాది అయినాడు. నాల్గు రోజుల క్రితమే జనతాలో కలిశాడు. ఇవ్వాళ బహిరంగ సభ పెట్టించాడు. ఆయన తాతలూ, తండ్రులూ యీ పరగణా అంతా దొరతనం చెలాయించారు.




## బాల గోపాలం



ఫోటో: ఎస్. బాబూరావు. ఉప్పులూరు

## బాల పాటలు

పాలు తాగిన పాప
పవ్వళించే వేళ
జోజోలు కావాలి
జేజేలు కావాలి.

—డాక్టర్ పి. తిరుమలరావు
లండన్

ఇపుడు ఆయనా, ఆయన పిల్లలూ 'దొరా' అనే పిలిపించుకుంటున్నారు. అట్టి జమీందారుగారు లేచి పరగణా యజమానిగా బయటనుంచి వచ్చిన నాయకులకూ, "త్యాగమూర్తి" అయిన రామచంద్రయ్యకూ పూలమాలలు వేశాడు.

మెడలో హారం వుంటే శ్వాస ఆగినట్టే అనిపించింది రామచంద్రయ్యకు. అది ఒదిలించుకున్నా గుండెల్లో బరువు తగ్గలేదు.

మురళీ మాస్టరుగారు జె. పీ. అంతటి వాడన్నాడు. అని మాస్టారు జన్మదినోత్సవ కమిటీకి శ్రీయుత జమీందారుగారు అధ్యక్షులుగా వుండాలనీ, మైసయ్యగారు కార్యదర్శిగా వుండాలనీ, యింకా యితర పెద్దలు సభ్యులుగా వుండాలని ప్రతిపాదిస్తున్నాడు.

షావుకారు వెంకటయ్య లేచి బలపరుస్తున్నాడు.

జమీందారుగారు లేచి తమ సమ్మతాన్ని తెలియజేస్తున్నాడు.

తనకు ఎందుకంత మన్ననో తెలియక రామచంద్రయ్యకు తల తిరిగిపోతున్నది. గుండెల్లో బరువూ. ఒళ్ళంతా చెమటలు. మనుషులు మసగ్గా కనిపిస్తున్నారు.

"ఇపుడు రామచంద్రయ్యగారు ప్రసంగిస్తారు" అని అధ్యక్షులు జమీందారుగారు ప్రకటించారు. "నా ఆరోగ్యం బాగాలేదు మాట్లాడలే"నని సంజ్ఞ చేశాడు రామచంద్రయ్య.

తర్వాత జనతా నాయకులు ఉపన్యసిస్తున్నారు. ఎవరేం మాట్లాడేది వినిపించడం లేదు రామచంద్రయ్యకు. ఆయన వాలిపోతున్న కన్నుల్లో, బరువెక్కుతున్న గుండెల్లో నరేందర్, రాజేశ్వర్, మోహన్ మెదులుతున్నారు. వాళ్ళెలా వున్నారో?

పెరిగిపోతున్న బరువును యిక మోయలేకపోయినట్టున్నాయి ఆయన గుండెలు. "అబ్బా" అని కేకవేసి పడిపోయాడు రామచంద్రయ్య.

సభ ఆగిపోయింది. గందరగోళం, త్రొక్కిసలాటనూ తప్పించుకుని ఓ నల్గురు రామచంద్రయ్యను జీపులో పడుకోబెటి మురళీ క్లినిక్కుకు తీసుకుపోయారు. అతడి క్లినిక్‌లో ప్రాణం విడవలేకనో ఏమో రామచంద్రయ్య మార్గ మధ్యంలోనే కన్నుమూశాడు.

రామచంద్రయ్య మరణవార్త అందరికీ తెలుస్తున్నంతలోనే ఆయన మరణంపట్ల శ్రద్ధాంజలి ఘటించడానికి మురళీ క్లినిక్ ముందు ఆవరణలో సంతాప సభ ఏర్పాటైంది.

బొంగురుపోయిన గొంతుకతో మైసయ్య 'మాస్టారు మరణం' పట్ల చాలా విచారిస్తున్నానన్నాడు. అంతలోనే ఆవేశంగా పిడికిళ్ళు బిగిస్తూ "మన మాస్టారు ఎంత ఆరోగ్యవంతుడో మీ అందరికీ తెలుసు. ఆయన చిగ్రున చీది ఎరగడు. జైల్లో వేయడంవల్లనే ఆయన ఆరోగ్యం దెబ్బతిన్నదని ఘంటాపథంగా చెప్పగలను. దీనికి బాధ్యులెవరు? మన మాస్టారును చంపిన హంతకులెవరు? ప్రభుత్వం. ప్రభుత్వమే బాధ్యత వహించాలి. మాస్టారు మరణానికి కారణాలు యేమిటో దర్యాప్తు చేయడానికి ఒక ఎంక్వయిరీ కమీషను వెంటనే ప్రభుత్వం వేయించాలి."

ఆవేశం తగ్గించి యిలా అన్నాడు. "మరో విషయం, మాస్టారుగారు నాతో అంటుండేవాడు. వారి ఆస్తి పాస్తులన్నీ ఏదైనా ప్రజా కార్యాలకు వినియోగించాలని. నేను రామచంద్రయ్య స్మారకట్రస్టు నొకదానిని స్థాపించాలని అనుకుంటున్నాను. దానికి స్వతంత్ర పిపాసులైన మీరంతా భూరి విరాళాలివ్వాలని ప్రార్థిస్తున్నాను"....

ఎన్నెన్నో విప్లవాలు! అన్నీ వర్ధిల్లాలి!